ENC-2-TA

# నేటి క్రైస్తవులకు దేవుడిచ్చు ప్రోత్సాహము - కార్యక్రమం 2

**డా. జాన్ ఆంకర్ బర్గ్:** మీరు పడుతున్న కష్టాలను బట్టి దేవుని ప్రోత్సాహం మీకిప్పుడు అవసరమను కుంటున్నారా? ఈ లోకపు భారాన్నంతటిని తమ భుజములపై మోస్తున్నట్లు భావిస్తూ కొందరు ప్రస్తుత కాలంలో ఈ లోకంలో జీవిస్తున్నారు. అనేక సమస్యల మధ్య చిక్కుకుని దుఃఖంలో, అయోమయంలో పడినట్లున్నారు. వారికి ఎప్పుడూ చింతయే. కొన్నిసార్లు జీవితం వారిని కృంగదీస్తున్నది. తత్ఫలితంగా, తమ భావాలను నియంత్రించుకోలేక ఎప్పుడో గానీ సంతోషాన్ని అనుభవించలేకున్నారు. మీరిప్పుడు ఇలాంటి పరిస్థితిలోనే ఉన్నారా? మరి కొందరికి అనేక సందేహాలు. దేవుడు నీవు చేసిన పాపాల్ని క్షమించడానికి నీకు కచ్చితంగా ఎలా తెలుస్తుంది? లేదా మీరు ప్రతిక్షణం క్రైస్తవ సంతోషాన్ని సమాధానాన్ని అనుభవిస్తూ, విజయంలో జీవించడమెలాగని ఆలోచిస్తూ ఉన్నారేమో.

"మనలోని అపరాధ భావాన్ని తొలగించి మంకు శాంతినివ్వడానికి దేవుడు మనకు ఏమి దయచేశాడనే" ప్రశ్నకు నేటి జాన్ ఆంకర్ బర్గ్ షోలో జవాబు చెప్పబోతున్నాము.

స్వాగతం ఈ లోకపు భారాన్నంతటినీ భుజాలపై మోస్తున్నట్లు భావిస్తూ పలువురు క్రైస్తవులు నేడు ఈ లోకంలో జీవిస్తున్నారు. అనేక సమస్యల మధ్య చిక్కుకుని దుఃఖంలో, అయోమయంలో పడినట్లున్నారు. వారికి ఎప్పుడూ చెంతయే. కొన్ని సార్లు జీవితం వారిని కృంగదీస్తున్నది. తత్ఫలితంగా తమ భావాలను నియంత్రించుకోలేక ఎప్పుడో గాని సంతోషాన్ని అనుభవించలేకున్నారు. తాను క్రీస్తును తన జీవితంలోకి ఆహ్వానించినా మనసులోంచి అపరాధభావం పోలేదని ఒప్పుకున్నా క్రైస్తవ స్నేహితునివలె మీరు ఉన్నారేమో. కారణమేమంటే, బైబిలు చదువుతున్నకొలది, ఆరాధనలు వెళుతున్న కొలది, దేవుడు ఆశిస్తున్నా విధంగా తాను జీవించడం లేదని గ్రహిస్తున్నాడు. పలువురు గతంలో ఘోరపాపాలు చేసినందువలన, ఇప్పుడు క్రీస్తు నంగీకరిచినా కూడా అపరాధభావంలోనే ఉన్నారు. తమను, దేవుడు క్షమించి, ప్రేమించి ఆశీర్వాదాలు నిస్తాడా అని ఆలోచిస్తున్నారు .

ఇప్పుడు, దేవుడు నిన్ను చూస్తున్నాడని తలిస్తే, ఏ పాపం నీకు గుర్తుకొస్తుంది? దేన్ని గూర్చి నీవు సిగ్గు పడుతున్నావు? దేవునితో నీకు సహవాసం లేకుండా ఏది నీకు అడ్డుపడుతుంది. నిరాశలో, కృంగుదలలో

ఉన్నావా? ఐతే, దేవుడు మనకిచ్చిన వాగ్దానాలను అర్ధం చేసుకొమ్మని కోరుతున్నాను. దేవుడిచ్చిన ఈ సమాచారం మిమ్మల్ని ఎంతగానో ప్రోత్సహిస్తుంది కనుక ఈ కార్యక్రమాలను తప్పక చూడండి.

ఒక ప్రశ్న తోటి దీన్ని ప్రారంభించుకుందాం. నీవు పెద్ద పాపువా? లేక చిన్న పాపిసేని అనుకుంటున్నావా? అందరూ తాము చిన్న పాపులమేనని అనుకుంటుంటారు. పాపాలను చూసాం కాని అవి చాలా చిన్న పాపాలని చెబుతారు. చిన్న పాపాలకు దేవుడు కోపపడడంటారు. ఏదో అప్పుడప్పుడూ చిన్న చిన్న అబద్ధాలాడారు, ఓర్పును కోల్పోయి ఎదుటి వారిని తిట్టారు. ఐతే, వెంటనే తాము చర్చికి వెళుతున్నామంటారు. కొంచం చందా కూడా ఇస్తున్నామంటారు. తాము వ్యభిచారం చెయ్యలేదు, బ్యాంకును దొంగతనం చేయలేదు, ఎవర్నీ హత్య చేయలేదు. ఇలాంటివే పెద్ద పాపాలని చెబుతారు. నీవూ చెబుతున్నావా?

దీనికి మరో వైపున, ఈ  కార్యకమాన్ని చూస్తున్న మీలో కొందరు తాము ఘోరమైన పాపాలను చేశామని భావిస్తున్నారు. ఘోరపాపల్ని పలుమార్లు చేశామంటారు. పలుమార్లు వ్యభిచారం చేశారు, స్నేహితులతో వివాహానికి ముందే రతి క్రీడల్లో పాల్గొన్నారు. డ్రగ్స్ కు, మద్యానికి బానిస అయ్యారు. రహస్యంగా అబార్షన్ చెయ్యియించుకున్నావేమో. లేక ఇతరుల డబ్బును దొంగిలించావేమో. లేక, కోపంలో హత్యచేసేందుకు ప్రయత్నించావేమో. నీవు ఈ పనులన్నింటిని చేయడమే కాకుండా, ఇప్పుడూ చేస్తున్నందున, నీవు కూడా, చాలా పెద్ద ఘోరపాపినని తలుస్తున్నావు. దేవుడు నిన్ను ప్రేమించడని, ఎన్నడు క్షమించడాని తలుస్తున్నావు.

సరే, మిమ్మల్నందరిని ఆశ్చర్యపరిచే ఒక మాట చెప్పబోతున్నాను. నిన్ను నీవు ఒక పెద్ద పాపిగా గుర్తించకపోతే, నీ జీవితంతో, నీ ప్రవర్తనతో దేవుణ్ణి తృప్తి పరచడం అసాధ్య మని గ్రహించకపోతే, యేసు క్రీస్తు బోధ మనకు సువార్త అనే సంగతిని నీ వెప్పటికి అపార్ధం చేసుకోలేవు. దేవుని సంతోష సమాధానాల నానుభవించలేవు. దేవుని కృపానీకు తప్పక అవసర మని గుర్తించనప్పుడే, నీవు దేవుని వద్దకు వినయంతో రాగలవు.

ఈ సంగతుల్ని మీకు వివరించడానికి ప్రయత్నిస్తున్నాను గలతీ ఐదవ అధ్యాయంలోని 15 పాపాల్ని చేయువారు దేవుని రాజ్యమును స్వతంత్రించుకోరని వాక్యం స్పష్టంగా చెబుతున్నది. గలతీ 5: 19-21. మొదటి ఐదు పెద్ద పాపాలుగా కనిపిస్తాయి. అవే మనగా జారత్వము, అపవిత్రత, కాముకత్వము, విగ్రహారాధన, అభిచారము ఈ పట్టిక చివర్లో మద్యపానం, అల్లరితో కూడిన ఆటపాటలున్నాయి. ఐతే పెద్ద పాపములని చెప్పబడుతున్న వాటి మధ్య, బైబిలు ద్వేషం, కలహం, మత్సరం, క్రోధం, కక్షలు, భేదములు,

విమతములు, అసూయలు, మత్తతములు గురించి చెబుతున్నది. వీటిల్లో ఏ పాపం చేసినా పరలోకం వెళ్ళలేరు. మీకివి పెద్ద పాపాలు కాకపోయినా దేవునికి పెద్దవే.

ఈ పాపాలను కొంచం లోతుగా పరిశీలిద్దాం ఎవరితోనైనా నిన్ను ద్వేషిస్తున్నా నన్నావా? ద్వేషమనగా, నీ కోపాన్ని రౌద్రాన్ని ఏదో ఒక పని ద్వారా ఇతరులపై ప్రదర్శిస్తున్నావన్న మాట. నీ మాటల్తో వారిని భాదించాలనుకున్నా వున్న మాట. ఆ పాపాన్నెప్పుడైనా చేశావా? అసహ్యం ద్వేషాలతోటి ఆ వ్యక్తి నిరంతరం ఎదుటి వ్యక్తి నాశనాన్ని కోరుతూ, ఇరువురుమధ్య పగను రెచ్చగొడుతుంటాడన్నమాట. నీకు వీలుకానంత ఉన్నత స్థాయిలో ఎదుటి వ్యక్తి జీవిస్తున్నప్పుడు నీ మనసులో కలిగే భావమే అసూయ అని పిలువబడే పాపం. వారికి పెద్దాయిల్లు ఉన్నది, ఖరీదైన కారు. నీ కంటే ఎక్కువ జీవమిచ్చే ఉద్యోగం. ఇది నీకు కొంచం కూడా నచ్చరు. ఇప్పుడు కొన్ని తప్పుల్ని బైబిలు చెబుతున్నది. ఎన్ని సార్లు నీవు ఓర్పును కోల్పోయావు? పట్టికలో తర్వాతి పాపం స్వార్థం. నీ కోసం ఆస్తుల్ని సమకూర్చుకోవడం గురించి మాత్రమే ఆలోచిస్తుంటావా? ప్రజలకు దేవునిపై ఉన్న అభిప్రాయంకాక, నీపై వారికున్న అభిప్రాయమే నీకు ముఖ్యమా? మనం పరలోకం వెళ్లకుండా అడ్డంపడేవాటిలో చివరిది వివాదం  మనలో కొందరు సదావాదిస్తూ తగువులాడుతుంటారు. కక్షలు, క్రోధం, అసూయతో ఇతరులకు చెందిన దానిని లాక్కుని అనుభవించాలని ప్రయత్నించడం వీటిల్లో దేన్నైనా మీరు చేశారా?

గమనించండి, విగ్రహారాధన, తాంత్రిక విద్యలతో ఇవి వ్రాయబడినాయి, దేవునికి కాక మరోదానికి ప్రాధాన్యతనివ్వడం విగ్రహారాధనే, ఆటలు, TV లోకసుఖాలు, నీ ఉద్యోగం, గర్వం, ఏదైనా కావచ్చు వీటిని దేవునికి ముందు నిలిపితే అది విగ్రహారాధన. ఇప్పుడు, ఒక క్షణం ఆలోచించండి. మిమ్మల్ని పరీక్షించుకోండి. దేవుడు మీ జీవితానికి తీర్పు తీర్చబోతుంటే, ఈ పాపాల్లో అనేకమైన వాటిని మీరు జీవితంలో పలుమార్లు, పదేపదే చేసి ఉన్నట్లయితే, మీ గురించి దేవుడు ఏమని తలుస్తాడు? మిమ్మల్ని పరలోకానికి రానిస్తాడా?

దీన్ని గురించి మీరు ఆలోచిస్తుండగా, ఆశ్చర్యం కలిగించే మరో ఉదాహరణనిస్తాను మొదటి కొరింథీ పత్రిక 6వ అధ్యాయంలోని పాపాలను చేసే వ్యక్తులు 'అన్యాయస్థులని' చెప్పబడింది. ఈ పట్టికలు విగ్రహారాధికులు, వ్యభిచారులు, ఆడంగితనము గలవారు, పురుషసంయోగులు, దొంగలున్నారు. ఐతే ఈ పాపాల తర్వాత చివరగా దురాశ పరులున్నారు. మీకు కావాల్సిన దానికంటే అధికంగా కోరుకోవడం దురాశ తర్వాత ఇతరులకున్న మర్యాదను గురించి ఇక్కడ పట్టికలో వ్రాయబడింది. దాని తర్వాత దోచుకొనువారు, ఇతరుల డబ్బును, ఆస్తులను లేక ఇతర వస్తువులను మోసం చేసి లాక్కునే వారు వీటిల్లో ఏదైనా పాపాన్ని చేశావా? చిన్న పాపాలన బడుతున్న ఇవి కూడా పెద్ద పాపాల ప్రక్కనే వ్రాయబడ్డాయి. (1 కొరింథీ 6: 9-10.).

జీవితంలో కొన్ని పాపాల వలన తీవ్ర దుష్ఫలితాలుంటాయని ఈ వచనాలు తెలియజేస్తున్నాయి. కొన్ని మన ప్రియులకు అధిక దుఃఖాన్ని కలుగజేస్తాయి. కొన్ని పాపాల వలన ఆరోగ్యానికి విపరీత నష్టం కలుగవచ్చు, వివిధ రకాలైన పాపలు ఉండవచ్చు కాని, దేవుని ఎదుట అవన్నీ భయంకర పాపాలే, మనం భయంకరమైన, ఘోరపాపులం కామని ఎందుకు తలపోస్తామంటే, నిరంతరం మనం దైవజ్ఞలతో కాక, ఇతరులతో మనల్ని పోల్చుకుంటున్నందు వలన, ఇలా జరుగుతుంటుంది.

"నాకూ అతనికున్నత జ్ఞానమున్నది, అతడు గెలిస్తే నేనూ గెలుస్తా" నంటారా? అది నిజం కావచ్చు గాని, అతడు ఓడిపోతే, మీరు కూడా ఓడిపోతారు. ఉదాహరణకు మీరు మరణించి దేవుని ఎదుట నిల్చున్నారనుకోండి, మీతోటి పోల్చుకుంటున్న మీ పొరుగువాడు మొదట న్యాయతీర్పులో నిల్చుంటాడు. దేవుడతని జీవితంలోని తప్పుల్ని పరిశీలించి అతడు నరకానికి వెళ్తుండగా దేవుడు బైబిలులో ఇచ్చిన ఆజ్ఞల ప్రాకారం అతడు జీవితంలో అనేక ఘోరమైన పాపాలను చేశాడని మీరు తెలుసుకుంటారు. మీరు కూడా అదేలాంటి పాపాల్ని చేసినందున, మీ వంతు వస్తున్నది. మీ మనో భావాలెలా ఉంటాయి? మరణం వరకు మీరు మారకపోతే సమయం మించి పోతుంది. దేవుని కనులతో మిమ్మల్ని పరీక్షించుకోండి, ఇప్పుడే.

దేవుని ఎదుట మన పరిస్థితిని గురించి మరో ఉదాహరణ బైబిల్లోని ఆజ్ఞలన్నిటి గురించి ఒక్క క్షణం ఆలోచించండి. మనం అనుసరించ వలసిన ప్రధానమైన, ముఖ్యమైన బైబిలు ఆజ్ఞ ఏదని మీరు తలపోస్తున్నారు? మత్తయి 22 లో యేసు చెప్పినది, "నీ పూర్ణ హృదయముతోను నీ పూర్ణాత్మతోను నీ పూర్ణమనస్సుతోను నీ దేవుడైన ప్రభువును ప్రేమింపవలెననునదియే. ఇది ముఖ్యమైనదియు మొదటియునైన ఆజ్ఞ. నిన్నువలె నీ పొరుగువానిని ప్రేమింపవలెనను రెండవ ఆజ్ఞయు దానివంటిదే. ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్రమంతటికిని ప్రవక్తలకును ఆధారమై యున్నవి" మత్తయి 22: 37-40.

సరే, మొత్తం బైబిలులో ఈ రెండు ఆజ్ఞలు చాలా ప్రధానమైనవి అయితే, వాటిని పాటిస్తున్నావా? నీ పూర్ణ హృదయంతో, పూర్ణ ఆత్మతో, పూర్ణ మనసుతో దేవుణ్ణి నీవు ప్రేమిస్తున్నావా? లేదని జవాబిస్తే దేవుడిచ్చిన ముఖ్యమైన ఆజ్ఞకు నీవు లోబడలేదన్నమాట. కనుక అందరం, తీర్పుకు లోబడాల్సిన పాపాలమే, "మీరిప్పుడు ఈ మాటను మాకు చెప్పినందుకు Thanks. మీకీ రోజు ప్రోత్సాహం అవసరం. దేవుని నుండి ఏదైనా శుభవార్త ఉన్నదా అని మీరు అడుగుతున్నారేమో. శుభవార్త ఉన్నది".

ఐతే దేవుని శాంతిని, క్షమాపణను పొందడానికి ముందు ఎంతగా దైవాజ్ఞలను దిక్కరించామో తెలుసుకోవడం ఎందుకు అంత అవసరం? కారణమేమంటే, పరిశుద్ధ దేవుని ముందు మీరు సమస్యల్లో పడబోతున్నారని, దేవుని తృప్తి పరచేందుకు ఆయన వద్దకు తీసుకురావడానికి మీ వద్ద ఏమీ లేదని, మీరు మొదట తెలుసుకుంటేనే గాని, దేవుడు మీకు ఇవ్వజూపుతున్న అద్భుతమైన రక్షణను గురించి అర్థం చేసుకోలేరు.

మీరేవేవో మంచి పనులు జీవితంలో చేశారు గనుకను చర్చి ఆరాధనలకు వెళుతూ ఎంతో భక్తి కలిగి పవిత్రంగా జీవించారు గనుకను, మీ పాపం కొట్టివేయబడు తుందనుకోకూడదు. అలా జరుగదు.

ఉదాహరణకు, మీరు విపరీత వేగంతో కారు తోలుతుండగా పోలీసు వాడు మీ కారును ఆపాడు పరిమితిని మించి గంటకు నలభైకిలో మీటర్ల వేగం. ఔను, మీరన్నది నిజమే, ఆఫీసర్ ఇప్పుడు స్పీడ్ లిమిట్ దాటాను. ఐతే, ఐతే, గత మూడేళ్ళుగా నేను స్పీడ్ లిమిట్ ను పాటిస్తూనే ఉన్నాను. కనుక నన్ను వదలమని అంటే వెంటనే పోలీసు ఏమంటాడో తెలుసా? "ఐ వాదం ఇక్కడ పని చెయ్యదు. గతంలో మీరు స్పీడ్ లిమిట్ ను పాటించి ఉండొచ్చు. ఐతే అలా పాటించడం మీ బాధ్యత మిగతా సత్ప్రవర్తన వలన ఇప్పటి మీ అపరాధం రద్దు చేయబడ" దంటారు.

నీతి ఆజ్ఞల విషయంలో, దైవాజ్ఞలను మనం పలుమార్లు ధిక్కరించాం. నీతిగా జీవిస్తుంటే, తగిన విధంగానే జీవిస్తున్నమాట. దీన్ని చూసి దేవుడు మనకు మార్కులివ్వడు. పలుమార్లు చేసిన పాపలు సత్ప్రవర్తనతో రద్దు చేయబడవు.

అపొస్తలుడైన పౌలు రోమా మూడు పందొమ్మిదిలో "ప్రతి నోరును మూయబడును, ధర్మశాస్త్ర క్రియల మూలంగా ఎవడును నీతిమంతుడని తీర్చబడడని" చెప్పాడు. మన సత్క్రియల మూలంగా, మనం జీవించిన విధానాన్ని బట్టి ఎవడును దేవుని దృష్టిలో నీతిమంతునిగా ఎంపిక చేయబడడు

ఇక పౌలు 21 వచనంలో చెప్పినది, "ఇట్లుండగా ధర్మశాస్త్రమునకు వేరుగా దేవుని నీతి బయలుపడుచున్నది" అనగా, నీతిమంతునిగా తీర్చబడాలనే మన ప్రయత్నాలపై ఆధారపడని నీతిని ఆయన మనకిచ్చాడు. దేవుడు దయ చేస్తున్న ఈ నీతి మనకెక్కడ నుంచి వస్తున్నది? దీనికొక ప్రశ్నతో జవాబునిస్తాను. తీర్పు దినాన నీవు దేవుని ఎదుట నిలువ బడినప్పుడు, క్రీస్తు తాను సిలువపై చేసిన త్యాగానికి నీవు దేవుని ఎదుట ప్రతిఫలం పొందవచ్చునాని చెబితే, దేవుడు సంతోషిస్తాడనుకుంటున్నావా? సంతోషిస్తాడు. దేవుడు దీన్ని మనకిస్తాడని బైబిలు చెబుతున్నది.

ఐతే మరొక సమస్య వస్తున్నది. మన పాపపు సమస్య. దేవుడు పాపాల్ని గమనిస్తాడు. వాటికి శిక్ష పడాలి. లేకుంటే ఆయన అన్యాయపు న్యాయ మూర్తి ఔతాడు. పరిశుద్ధ దేవుడు కాడు. దేవుడు ఏం చేశాడు? మరలా జవాబు యేసే. ఆయన పవిత్రంగా జీవించి, సిలువపై మరణించి, మనందరి పాపాల్ని దేవుడు ఆయనపై మోపేలా చేశాడు. అప్పుడు దేవుడు, మనందరం మునుపు చేసిన పాపాలకు, చేయబోయే పాపాలకు యేసు క్రీస్తును శిక్షించాడు. దేవుని కోపం, ఆయన ఆగ్రహం, మనం అనుభవించాల్సిన నరకం, సమస్తం క్రీస్తుపై ఉంచబడినాయనే సంగతిని గుర్తించారా? మన మెన్నడు చెల్లించలేని అపరాధ రుసుమును యేసు మనకోసం చెల్లించాడు.

యేసు పాపులకొక ప్రత్యామ్నాయానిస్తున్నాడు. ప్రశ్నిస్తున్నాడు, నీ పాపపు సమస్యను నేను పరిష్కరిస్తానని నమ్ముతావా? నీ మనసును, జీవితాన్ని మార్చడానికి నాకు అనుమతినిస్తావా? లేక, నీ పాపాలలోనే జీవిస్తూ మరణించి, తీర్పుదినాన దేవుని ఎదుట, న్యాయతీర్పులో నీవు అపరాధివని తీర్పు తీర్చబడి, నీ పాపాలను బట్టి దేవుని ఆగ్రహానికి గురై నిత్యనరకాగ్ని శిక్షను అనుభవించబోతున్నావా" జవాబిచేందుకు ఎవ్వరు చాలాసేపు ఆలోచించాల్సిన పనిలేదు. యేసు ఇస్తున్న మొదటి ఆఫరును తిరస్కరించేందుకేదైనా కారణమున్నదా?

బైబిలు వాగ్ధానం చేసింది, “దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను, కాగా ఆయన తన అద్వితీయ కుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతి వాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను. లోకము తన కుమారుని ద్వారా రక్షణ పొందుటకే గాని లోకమునకు తీర్పు తీర్చుటకు దేవుడాయనను లోకమునకు పంపలేదు”. యోహాను 3:16-17.

విరామం.

ధర్మ శాస్త్ర సంబంధమైన క్రియల మూలముగా ఏమనుష్యుడును దేవుని దృష్టికి నీతిమంతుడని తీర్చబడడని పౌలు వ్రాసిన సంగతి గుర్తున్నదా? తీర్చబడటమనగా చట్ట సంబంధంగా 'ఒప్పుకొనడం' న్యాయస్థానంలో, సాక్ష్యాలన్నిటిని విన్న తర్వాత, జడ్జి ఆ వ్యక్తి నేరస్తుడని కోర్టులో ప్రకటించి. అతడికి తగిన శిక్ష విధించగలడు, లేదా అతడు అపరాధి అనగలడు. జడ్జి యొక్క తీర్పు, అతడు నీతిమంతునిగా తీర్చబడినాడని కోర్టులో ప్రకటించినప్పుడు అతనిలో ఏదోషములేదని కోర్టు నిర్ణయించినందన్న మాట అతడు నిరపరాధి, నిర్దోషి.

బైబిలులో, ఒక మనుషుడు యేసు క్రీస్తును విశ్వసించినప్పుడు, దేవుడు అతడి పాపాన్ని క్షమించాడని చెప్పడానికి, అపొస్తలులు, వారు నీతి మంతులుగా తీర్చబడినారనే మాటను పదే పదే వాడారు. దేవుడు అదే మాట చెప్పాడు. అనగా, ఒక పాపై క్రీస్తును విశ్వసించినప్పుడు, తన పాపాన్ని బట్టి భవిష్యత్తులో తనకెలాంటి శిక్ష పడదని దేవుడు ప్రకటిస్తున్నాడన్నమాట.

రోమా 5:1. "కాబట్టి విశ్వాసమూలమున మనము నీతిమంతులముగా తీర్చబడి, మన ప్రభుపైన యేసుక్రీస్తుద్వారా దేవునితో సమాధానము కలిగి యుందము. మరియు ఆయనద్వారా మనము విశ్వాసము వలన ఈ కృపయందు ప్రవేశము గలవారమై అందులో నిలిచి యున్నాము"

రోమా 4:5 చెప్పుచున్నది. "పనిచేయక, భక్తిహీనుని నీతిమంతునిగా తీర్చు దేవుని నమ్మువానికి, వాని విశ్వాసం నీతిగా ఎంచబడుచున్నది" అనగా, మనం క్రీస్తును విశ్వసించిన వెంటనే, దేవుడు మనకొక కొత్త

స్థానాన్ని, కొత్త పరపతిని, మునుపు లేని కొత్త నీతిని దయచేస్తాడన్న మాట క్రీస్తు నీతిని ఆయన మనకు జమ చేస్తాడు. దాన్నెలా పొందాలి?

పౌలు రోమా 3:22 లో, "అది యేసుక్రీస్తు నందలి విశ్వాసమూలమైనదై, నమ్ము వారందరికి కలుగు దేవుని నీతియైయున్నది" అంటున్నాడు.

నీవు ఆయన యొద్దకు వచ్చి, నీ పాపాల కొరకు యేసుక్రీస్తు సిలువపై మరణించాడని నమ్ముతున్నానని చెప్పాలని ఆయన నిన్ను ఆహ్వానిస్తున్నాడు. నీ పాపాలను శుద్ధీకరించమని ఆయనను అడిగితే తప్పక శుద్ధీకరిస్తాడు. వాగ్దానం చేశాడు. మీలో కొందరు క్షమాపణ అడిగినా, వెనక్కు జారిపోయి "పెద్ద పాపాలన" బడేవాటిని చేశారు. మీ పాపం ఎంత పెద్దదైతే క్షమాపణ అంత తక్కువనుకుంటున్నారు. పాపం తక్కువైతే, అధిక క్షమాపణ లభిస్తుందను కుంటున్నారు. అది నిజంకాదు. దేవుని కుమారుని మరణం, ఆయన మన కోసం చిందించిన రక్తం విలువ మీరు మునుపు చేసిన, లేక చేయబోయే పాపాలన్నిటికంటె అధికం. మీరు ఒప్పుకున్నా పాపల్నే కాక అన్ని పాపాల్ని క్షమిస్తానని దేవుడు చెప్పలేదు. యేసు వాటికి వెల చెల్లించాడు.

మొదటి కొరింథీ 6:9 లో చెప్పబడిన, పెద్ద పాపాలు జారత్వం, విగ్రహారాధన, ఆడంగితనం, పురుష సంయోగం, దొంగతనం, పిసినారితనం, మద్యపానం, దూషణ, దోచుకోవడం మీకు గుర్తున్నదా? తర్వాత ఏంచెప్పాడో చూడండి. మీలో కొందరు అట్టివారై యుంటిరి. వారు యేసుక్రీస్తు వద్దకు వచ్చినప్పుడు దేవుడు వారిని క్షమించి వారిని పూర్తిగా మార్చి శుద్ధీకరించాడు. క్రీస్తు నామమును, దేవుని ఆత్మ యందును మీరు కడుగబడి పరిశుద్ధపరచబడిన వారై నీతిమంతులుగా తీర్చబడితిరి. (1 కొరింథీ 6:11) వారు క్షమించబడినారు. మీరు క్షమాపణను పొందితే గాని దేవుని సంతోషాన్ని అనుభవించలేరు. మీ వ్యక్తిగత పాపాలన్నీ క్షమించబడినాయా అనే చిన్న అనుమానం మిగిలినా. మీకు మనశ్శాంతి లభించదు.

హెబ్రీయులకు వ్రాసిన పత్రికలో, "నిత్యుడగు ఆత్మ ద్వారా తన్నుతాను దేవునికి నిర్దోషినిగా అర్పించుకొనిన క్రీస్తు యొక్క రక్తము, నిర్జీవక్రియలను విడిచి జీవము గల దేవుని సేవించుటకు మీ మనసాక్షిని ఎంతో ఎక్కువగా శుద్ధిచేయును". (హెబ్రీ 9:14).

మీరు ఎలాంటి పాపలు చేసినా, మీలో ఎంత అపరాధ భావమున్నా క్రీస్తు రక్తము మీ కోసం చిందించబడిందని దేవుడు చెబుతున్నాడు. మీరు విశ్వాసంతో ఆయన వద్దకు వచ్చి క్షమించమని అడిగితే వెంటనే మీకు క్షమాపణ మిమ్మల్ని నరకానికి నడిపించే మీరు చేస్తున్న పనులన్నిటిలో నుండి దైవాత్మ మిమ్మల్ని విడిపిస్తాడని దేవుడు వాగ్దానం చేస్తున్నాడు. ఐతే దేవుడు కశ్చితంగా ఇదే వాగ్ధానాన్నిచ్చాడు.

ఐతే విశ్వాసం పని ఏమిటి? మనం పశ్చాత్తాప పడాలా? మిమ్మల్ని మీరు శుద్ధీకరించుకుని దేవుని ముందుకు రావడం, దైవాజ్ఞలకు లోబడటం, ఇదంతా విశ్వాసం కాదు. విశ్వాసంలోనుండి ఇవన్నీ వస్తాయి. ఐతే విశ్వాసంలోంచి వచ్చేదాన్ని మనం విశ్వాసమన కూడదు. దేవుని ఎదుట నీతిగా తీర్చబడడానికి విశ్వాసానికి క్రియలు అక్కరలేదు. యేసు క్రీస్తును గురించి మనం పూర్తిగా తెలుసు కోవడంపైనను, ఆయన సిలువ మరణం పైనను, దేవుడు నీ కివ్వజూపుతున్న రక్షణ పైనను విశ్వాసం ఆధారపడుతుంది. ఐతే విశ్వాసమంటే రక్షణ సత్యాలను నమ్మడం మాత్రమే కాదు, అసత్యాలను అంగీకరించడం కూడా విశ్వాసమే ఇక చివరిగా, దీంతో నమ్మకమున్నది. ఐ మూడూ కలిస్తే అది రక్షించే విశ్వాసమౌతుంది.

పలువురికి సంతోషం, సమాధానాలెందుకు లేవంటే ఐ మూడు అంశాలలో ఒకటి మీలో కొరవడింది. దేవుడేంచెబుతున్నాడో మీకు తెలిసి ఉండొచ్చు. దాన్ని మీరు అంగీకరిస్తూ ఉండవచ్చు. ఐతే కొందరు తమను తామే నమ్మడం లేదు. క్రీస్తుతో సంబంధాన్ని నమ్మడం లేదు. దీన్ని మీకు వివరించబోతున్నాను.

నయాగరా జలపాతంపైన ఇనుప చేంతాడును గట్టిగా బిగించి కట్టి కెనడా వైపునుండి అమెరికా వైపుకు దానిపై నడిచి వెళ్తానన్న సాహసి గురించిన కథ ఇది. అతడు తాటిపై అవతలివైపుకు వెళ్లి తిరిగిరావడం చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు.

తర్వాత, ఒంటి చక్రపు తో పుడు బండిలో మూడు ఇసుక మూటల్ని పెట్టుకున్నాడు, ఒక్కొక్కటి ఒక మనిషి బరువు ఇప్పుడు మళ్ళీ ప్రాణాంతక జలపాతంపై తోపుడు బండిని నెట్టుకుంటూ అవతలివైపుకు వెళ్ళాడు. ప్రజలు వెర్రిగా చప్పట్లు కొడుతున్నారు.

చప్పట్లు ఆగిన తర్వాత అతడు, "తోపుడు బండిలో మనిషిని కూర్చోబెట్టి భద్రంగా అవతలి వైపుకు తీసుకెళ్లి తీసుకురాగలనని ఎందరు నమ్ముతున్నారన్నాడు". సాహసాన్ని చూస్తున్న ప్రేక్షకులు అందరు చేతులెత్తి చూపించారు. "మీరు చేయగలరు" అన్నారు. అతడు నేను చేయగలనని నమ్మిన వారు బండిలోకి వచ్చి కూర్చోమన్నాడు.

ఎవ్వరూ రాలేదు చూశారా, చూసిన దాన్నిబట్టి అతడు తమను జలపాతం దాటిస్తాడని నమ్ముతున్నారు గని అతడ్ని విశ్వసించి తోపుడు బండిలో కూర్చోడానికి ఎవ్వరూ ముందుకు రావడం లేదు.

మీలో కొందరు యేసుతో ఇలాగే ఉన్నారు. క్రీస్తు మీకోసం మరణించాడని దేవుడు మిమ్మల్ని క్షమిస్తున్నాడని మీకు తెలుసు. నీవు పాపివని నీకు రక్షకుడు అవసరమని ఒప్పుకుంటున్నావు. ఐతే, దేవుడ్ని హస్తాల్లోకి అప్పగించుకుని ఆయన్ను నమ్మలేదు. క్లుప్తంగా చెప్పాలంటే, మీ రక్షణ, నా రక్షణ, ఇవి రెండూ ఒకే ఒక

ప్రశ్నపైన ఆధారపడి ఉన్నాయి. క్రీస్తు కల్వరి సిలువపై మరణించినప్పుడు, నా పాపులకు పూర్తి పరిహారం చెల్లించాడనే సత్యాన్ని నమ్మి విశ్వసంతో క్రీస్తు నంగీకరించేందుకు సిద్ధంగా ఉన్నా నా?

ఐతే, పశ్చాత్తాపం నిజమైన విశ్వాసం వలననే వస్తుంది. ఎప్పుడో నా హృదయంలో మార్పు వస్తుందని కాక, మునుపే హృదయంలో వచ్చిన పాపాల్ని బట్టి నా పాపాలను వదిలి వేసి జీవిస్తాను. క్రీస్తును నా హృదయంలో అంగీకరించిన తర్వాత, దేవుడు నాలో చేసిన క్రియనుబట్టి, నా ప్రవర్తన విషయంలో పశ్చాత్తాపపడబోతున్నాను. క్రీస్తు నంగీకరించి, ఆయన కృప మనలో పనిచేస్తుండగా పశ్చాత్తాపపడతాం. యేసుక్రీస్తును నీ రక్షకునిగా అంగీకరించి నీ పాపాలకు దేవుని క్షమాపణ నందుకోడానికి నీవు చేయాల్సిన దేమిటంటే, క్రీస్తు దేవుని కుమారుడని నమ్మడం; నీ పాపాలకు యేసు సిలువపై మరణించాడు; ఆయనే నీ రక్షకుడని నమ్మడం. రక్షణ పొందడానికి వేరొక బాధ్యతను దేనిని దేవుడు ప్రజలపై మోపలేదు. సత్క్రియలు చెయ్యాలనే భాధ్యతను వారిపైన మోపితే, వీరి జీవితంలోకి విచ్చే కృపను తగ్గించి నట్లవుతుంది.

రోమా 10:9. స్పాష్టంగా చెబుతున్నది, "యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయ నను లేపెనని నీ హృదయ మందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు".

యేసుక్రీస్తు నీ పాపాలన్నిటిని తొలగిస్తాడని నమ్మడానికి నీవు సిద్ధంగా ఉన్నావా? అలాగైతే, ఇప్పుడు నేను మీ కోసం ప్రార్థిస్తాను. అందరూ నా తోటి ప్రర్థించండి. "ప్రియా దేవా! క్రీస్తు నా పాపాలకు పరిహారం చెల్లించాడు నన్ను ప్రేమించి, క్షమించి, శుద్ధీకరించాడని నీవు సిద్ధమేనని నమ్ముతున్నాను. అనేక విషయాల్లో నేను విఫలమయ్యాను. నీవు నా జీవితంలోకి రావాలి. నీ పరిపూర్ణ క్షమాపణ నంగీకరిస్తున్నాను నేను యేసు రక్షణలోకి వస్తున్నాను. క్రీస్తు నామమున ప్రదిస్తున్నాను. ఆమెన్!".

యేసు చెప్పినది, "నేను గొఱ్ఱెలకు మంచి కాపరిని... న గొఱ్ఱెలు నా స్వరము వినును. నేను వాటిని ఎరుగుదును. అవి నన్ను వెంబడించును. వాటికి నిత్యజీవము నిత్తును. అవి ఎన్నడును నశింపవు. వాటిని నా వద్ద నుండి ఎవ్వరును తీసుకొన లేరు".

ఐతే మీలో కొందరు, "నేనింకా పాపం చేస్తున్నాను. ఇష్టం లేకున్నా, చేస్తున్నా నంటున్నారు". ఈ  సమస్యను పరిష్కరించేందుకు దేవుడేమి చేయమంటున్నాడు. నీలో అపరాధభావముంటే, పాపం చేసియుంటే, దాన్ని క్రీస్తు ముందుకు తెచ్చి మిమ్మల్ని క్షమించమని అడగండి క్షమిస్తాడు.

వచ్చే వారం మనం క్రైస్తవ జీవితంలో సంతోష సంధానాలలో జీవిస్తూ చేదు అలవాట్లనూ, పాపాన్నీ వదలడానికి దేవుడిస్తున్న శక్తిని గురించి చర్చిద్దాం. ఆ కార్యక్రమాన్ని తప్పక చూడండి.

వచ్చే వరం కార్యక్రమం లోని దృశ్యాలకొరకు చూస్తేనే ఉండండి.

**మా మరిన్ని టీవీ ప్రోగ్రామల్ని  చూసేందుకు ఉచిత  John Ankerberg Show App చెసుకొండి**

**"యేసు క్రీస్తును అంగీకరించడానికి ప్రార్థించు" @ JAshow.org ను**


ద జాన్ ఆంకర్ బర్గ్ షో

పోస్ట్ బాక్స్ 8977

చట్టనూగా, TN 37414 అమెరికా.

మా వెబ్ సైట్: JAshow.org